క్లుప్తంగా

పార్టీ అభివృద్ధికి కృషి


ఫయాజ్ బాషా

జమ్మలమడుగు రూరల్: వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని జమ్మలమడుగు మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ దఫేదార్ ఫయాజ్ బాషా పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ విభాగం జాయింట్ సెక్రటరీ నియమించిందని తెలిపారు. తన నియమాకానికి కృషి చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

దర్గాలో ప్రార్థనలు


దర్గాలో ప్రత్యేక ఫాతెహా నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి


కమలాపురం: కమలాపురంలో జరుగుతున్న హజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాద్రి ఉరుసు ఉత్సవాలకు కమలాపురం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం హాజరైన ఆయనకు పీఠాధిపతి హజరత్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి, దర్గా కన్వీనర్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో దర్గా మర్యాదలతో స్వాగతం పలికారు. దర్గాను దర్శించుకున్న ఆయన స్వామి వారి మజార్లపై పూలచాదర్లు సమర్పించి ప్రత్యేక ఫాతెహా నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి వద్ద ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆయనను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవ రెడ్డి, కొండారెడ్డి, ఇర్ఫాన్, రామసుబ్బారెడ్డి, గండి భాస్కర్, సుధీర్, నాగేశ్వర్ రెడ్డి, శ్రీరాం రమణ, మఠ్రి సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు


కమలాపురం రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న సీఐ, ఎస్ఐ పోలీస్ సిబ్బంది

కమలాపురం: జిల్లాలో వరుసగా జరుగుతున్న చోరీలను అరికట్టేందుకు కమలాపురం మండలంలోని పలు అనుమానిత ప్రదేశాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. సోమవారం జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కమలాపురం సీఐ ఎస్కే రోషన్, ఎస్ఐ విద్యాసాగర్ సిబ్బందితో కలసి రైల్వే స్టేషన్, లాడ్జీలతో పాటు మండలంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను విచారించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు ఇంటి నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో నగదు, బంగారు ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలా ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కొత్త వ్యక్తులు సంచరిస్తూ ఉంటే తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సీఐ 91211 00529, ఎస్ఐ 91211 00532 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

పోలీసుల రూటే.. సపరేటు


అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సర్వర్ గది తలుపునకు బేడీలు వేసిన పోలీసులు

పులివెందుల రూరల్: అర్బన్ పోలీసుల రూటే సపరేటు. సాధారణంగా వివిధ కేసుల్లో పట్టుబడిన ముద్దాయిలను కోర్టులో హాజరుపరచాలన్నా.. పోలీస్ స్టేషన్లకు తరలించాలన్నా వారి చేతులకు బేడీలు వేసి తీసుకెళ్లడం సర్వసాధారణం. కానీ అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సర్వర్ గదికి కూడా పోలీసులు బేడీలు వేశారు. సాధారణంగా తలుపులకు తాళాలు వేస్తారు. పులివెందుల పోలీసుల రూటే సపరేటు కాబట్టి గదులకు కూడా ఇలా బేడీలు వేసి ఉంచారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వారంతా తలుపులకు ఉన్న బేడీలు చూసి ఖైదీలకే కాదు, పోలీస్‌స్టేషన్‌లోని తలుపులకు కూడా బేడీలు వేశారంటూ చర్చించుకుంటున్నారు.

మార్పు కోసం మహిళ ఉద్యమించాలి

కడప ఎడ్యుకేషన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేడ్కర్ 134 జయంతి సందర్భంగా కడప నగరంలోని యుటిఎఫ్ కార్యాలయం నందు 'మార్పు కోసం మహిళ'అనే అంశం మీద యుటీఎఫ్, జన విజ్ఞాన వేదిక, ఐద్వా, సిఐటియు, అంగన్వాడి సంఘాల ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు సుజాతరాణి ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక నాయకురాలు అరుణ అధ్యక్షతన నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహిళలు శాస్త్ర దృక్పథం అనే అంశం మీద కడప ఆర్ట్స్ కాలేజ్ లెక్చరర్ కల్పన మాట్లాడారు.

దేశ పురోగతికి అంబేడ్కర్ ఆశయాలే స్ఫూర్తి

- అంబేడ్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి
- రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- ఘనంగా 134వ జయంతి వేడుకలు


కమలాపురం: కేక్ కట్ చేస్తున్న నరేన్ రామాంజులరెడ్డి, నాయకులు


పులివెందుల టౌన్ : కేక్ కట్ చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, నాయకులు

కమలాపురం: దేశ పురోగతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలే స్ఫూర్తి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి కొనియాడారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ దేవదానం ఆధ్వర్యంలో అంబేడ్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. అనంతరం నరేన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ అంబేడ్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, దేశ ప్రజలందరి ఆస్తి అన్నారు. ప్రపంచ దేశాల్లో అత్యంత పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమేనని, అలాంటి రాజ్యాంగానికి కేవలం 2 ఏళ్ల 11 నెలల 8 రోజుల్లో పూర్తి చేశారన్నారు. ఆయన వ్యక్తి కాదని, సమాజానికి మానవత్వం నేర్పిన మానవ రూపంలోని దేవుడు ప్రశంసించారు.

అంబేడ్కర్ గౌరవాన్ని కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వం

బీఆర్ అంబేడ్కర్ గౌరవం ప్రపంచ దేశాల్లో చాటుతుంటే ఏపీలో మాత్రం అంబేడ్కర్ గౌరవాన్ని కాపాడలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని నరేన్ రెడ్డి ధ్వజమెత్తారు. సాక్షి దినపత్రికలో వచ్చిన కథనాన్ని చూపుతూ విస్మయం వ్యక్తం చేశారు. జగనన్న తన హయాంలో కోట్లు వెచ్చించి ప్రపంచంలోనే ఎత్తైన అంబేడ్కర్ విగ్రహం నిర్మిస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ విగ్రహ నిర్వహణ కూడా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జెట్టి నగేష్, సుబ్బన్న, చంటి, చంద్రపాల్ పాల్గొన్నారు.

చక్రాయపేట మండలంలో..

చక్రాయపేట: చక్రాయపేట మండలంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘణంగా నిర్వహించారు. చక్రాయపేటలోని ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద డీబీఎస్‌యూ జిల్లా కన్వీనర్ యేసోబు ఆధ్వర్యంలో అడ్వకేట్ రమేష్, ఆర్టీసీ టీసీ రామచంద్ర,వై ఎస్ఆర్‌సీపీ నేత శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ పెద్ద రామయ్య, హాస్టల్ వార్డెన్ కేశవులుతో పాటు విద్యార్థులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు.

వల్లూరు: వల్లూరు అరుంధతి వాడలో దేవిస్ సేవా సంస్థ అధ్యక్షుడు ఓబులేసు ఆధ్వర్యంలో సోమవారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెంకటరమణ, కార్తీక్, శశి, భార్గవ్, నాగసింహ, శివ, చిన్న,అఖిల్, ఓబులేసు, హరి పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆలోచనా విధానాలు అనుసరణీయం

పులివెందుల రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానాలు అనుసరణీయమని, పేదల అభ్యున్నతికి ఆయన భావాజాలం మార్గదర్శకంగా నిలుస్తుందని పట్టణంలోని స్థానిక జేఎన్‌టీయూ కళాశాలలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ శేషమహేశ్వరమ్మ అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎం.సాంబయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఆవరణలో..

పట్టణంలోని స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణంలో సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో డిపో ఎంఎఫ్ శ్రీకాంత్, ఎస్టీ కుళ్లాయప్ప, డీసీ యోసేబు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ యూనియన్ నాయకులు జయరాం, ఎం.ఎం.రెడ్డి, ఆర్.కె.రెడ్డి, సీపీ రెడ్డి, రమణ, ఈశ్వరయ్య, డీపీ రెడ్డి, పీవీవైఎస్ రెడ్డి, కేఎం రెడ్డి, అధికారులు ఆర్ఎంఎస్ రెడ్డి, బుజ్జారమ్మ, సరస్వతి, సుహాసిని, ఆచారి, మధు, మధు, రత్నం, సీలయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యాలయంలో..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని జయమ్మ కాంప్లెక్స్‌లో ఉన్న మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యాలయంలో సోమవారం ఆ ఫెడరేషన్ తాలూకా అధ్యక్షుడు తూర్పింటి హరిప్రసాద్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఈఎఫ్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ అడవి రాముడు, ట్రెజరర్ రవీంద్ర, ఉపాధ్యక్షుడు శ్రీనివాస పిల్లే, కత్తి శ్రీనివాస్, ఎస్.గంగన్న, టీచర్ రవీంద్ర, రామసుబ్బయ్య, టీచర్ సూర్య నాయక్, హరినాథ్, బ్రహ్మయ్య, రామ్మూర్తి పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

పులివెందుల టౌన్ : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక పాత ఆర్టీసీ బస్టాండు వైఎస్సార్ సర్కిల్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు కోళ్ల భాస్కర్, సూరి, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ముస్తాబు చేసిన అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్ మనోహర్‌రెడ్డి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిశోర్ ఏర్పాటు చేసిన భారీ కేక్ ను వైఎస్ మనోహర్‌రెడ్డి కట్ చేశారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు హాలు గంగాధర రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోడిరమణ, చంద్రమౌళి, రంగాపురం మధు, విజయ్ భాస్కర్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

ఘన నివాళి

అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని బీజేపీ నాయకులు, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ శశిభూషణ్ రెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ చిత్ర పటానికి వైఎస్ మనోహర్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రమణప్ప సత్రంబడి పాఠశాలలో..

పట్టణంలోని స్థానిక రమణప్ప సత్రంబడి పాఠశాలలో సోమవారం స్నేహిత అమృత హస్తం సేవా సమితి, ఉచిత ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ హాజీవల్లి, ఎస్ఏహెచ్ఎస్ అధ్యక్షుడు రాజు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్అండ్‌సైన్స్ టెక్నాలజీ కళాశాలలో

పులివెందుల పట్టణంలోని ఫుడ్అండ్‌సైన్స్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మాధవ అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ అధికారి జయమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా తహసీల్దార్ నాగేశ్వరరావు ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వీఆర్ఓలు గోపాల్, గంగరాజు, వీఆర్ఏ వీరు, అటెండర్ తుల శమ్మ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: స్థానిక వెలుగు కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఎంఈఓ ఓబులేసు నివాళులర్పించారు. అలాగే మంగపట్నం సమీపంలోని మానసిక దివ్యాంగుల ఆనాధ శరణాలయంలో సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో పండ్లు స్వీట్లు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, నాగసుబ్బరాయుడు, శ్రీనివాసులు, తులసిరాముడు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

వేంపల్లె : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం బాబా సాహెబ్ అంబేడ్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో, డిగ్రీ కళాశాలలో వారు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి, ప్రథమ న్యాయశాఖ మంత్రి, దేశంలో ప్రముఖ న్యాయ నిపుణుడుగా, ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి రవికుమార్, డీన్ అకడమిక్ రమేష్ కైలాష్ కళాశాల అధ్యాపక బృందం, సిబ్బందిపాల్గొన్నారు.

అన్నదానం

చింతకొమ్మదిన్నె : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 134వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని రింగురోడ్డులో వున్న అంబేడ్కర్ సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాతంగి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ నాయకులు పెద్ద సుబ్బరాయుడు, పీజీ గంగయ్య, లారెన్స్ అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కమలాపురం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ సభ్యుడు నరేన్ రామాంజనేయరెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఎస్సీ సెల్ నాయకుల అద్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల ఉపాధ్యక్షుడు జీవీ సుధాకరరెడ్డి, వైఎస్సార్‌సీపీ కమలాపురం నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, చింతకొమ్మదిన్నె మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, కళాయాదవ్, ఎస్సీ సెల్ నాయకులు పెద్ద సుబ్బరాయుడు, పీజీ గంగయ్య, లారెన్స్ పాల్గొన్నారు.

లింగాల : బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా లింగాల మండలంలోని ఎగువ లింగాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ద ఫౌండేషన్ ఆఫ్ లైట్ ఆఫ్ లైఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు బలసముద్రం బాబు, ట్రెజరర్ సాకే చిన్నపుల్లయ్య, రామకృష్ణ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

ఎర్రగుంట్ల : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు ఆర్టీపీపీ, ఎర్రగుంట్లలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీపీపీ ఇన్‌చార్జి సీఈ సోమశేఖర్‌రెడ్డి ఆర్టీపీపీలో ఫౌంటేన్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆర్టీపీపీ ఎస్ఈ దేవేంద్రనాయక్, ఇన్‌చార్జి సివిల్ పర్యవేక్షక అధికారి క్రిష్ణమోహన్, ఫ్యాక్టరీ మేనేజర్ సిద్దయ్య, ఆర్ఐ రమేష్, విజిలెన్స్ సీఐ నారాయణయాదవ్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో విశ్రాంతి ఉపాధ్యాయుడు సుబ్బిరెడ్డి అధ్యక్షతన బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కలమల్లలో..

మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ చిత్రాల హెప్సిభా ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

జమ్మలమడుగు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించడంతో పాటు, సేవా కార్యక్రమాలను నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మున్సిపల్ వైస్‌చైర్మన్ సింగరయ్య, మున్సిపల్ విభాగ జిల్లా అధ్యక్షుడు హృషికేశవరెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి రహదారిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 10వ వార్డు ఇన్‌చార్జి కిరణ్, ఎస్సీ విభాగ ప్రధాన కార్యదర్శి మార్బుల్ శ్రీను పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

ఎమ్మార్పీఎస్, వివిధ అనుబంధ సంస్థల ప్రతినిధులు అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం అంబేడ్కర్ అనేక పోరాటాలు చేశారని కొనియాడారు.

మాలమహానాడు ఆధ్వర్యంలో..

మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మానియేలు ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.

భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

ముద్దనూరు: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక కొత్త కొట్టాల వీధిలో ఆ సంఘం నాయకులు గంగులయ్య, దర్శనం బాబు ,రమణయ్య, ఓబులేసు, వెంకట్ ఆయన చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక ఎంపీడీఓ ముకుందరెడ్డి, పోలీసుస్టేషన్‌లో సీఐ దస్తగిరి, ఎస్ఐ మైనుద్దీన్ ,గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ఈఓ లక్ష్మీ నరసింహులు, ఇతర సిబ్బంది, వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి అంబేడ్కర్ సేవలను కొనియాడి ఆయనకు నివాళులర్పిచారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె: మండల కేంద్రమైన వీరపునాయునిపల్లెలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134 జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్ర పటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు నరేష్, నవీన్, విష్ణు, ఆంజనేయులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేద, బడుగు, బహీన వర్గాల ఆశాజ్యోతి, ఆయన ఆశయాలను కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, రిటైర్డ్ జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ నిర్మల ప్రభావతిలు కొనియాడారు. అంబేడ్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం బుద్దాయపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అలాగే పెండ్లిమర్రిలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రమణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి వేడుకలు

వల్లూరు (చెన్నూరు) : చెన్నూరు మండలం రామనపల్లె గ్రామంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని అంబేడ్కర్ సేవా సంఘం అధ్యక్షులు తంగెళ్ల గురయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సేవా సంఘం సెక్రెటరీ పెనగలూరు పెంచలయ్య, యూత్ సభ్యులు. తంగెల్ల రామాంజనేయులు, మిట్టపల్లి సుమన్, నాగళ్ళ శివ, సుమన్, పెద్ద ఓబులేసు, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎర్రగుంట్ల : అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాలర్పిస్తున్న ఆర్టీపీపీ సీఈ గౌరీపతి తదితరులు


చక్రాయపేటలో..


వల్లూరులో..


సింహాద్రిపురంలో..


కొండాపురంలో..


జమ్మలమడుగులో..


పెండ్లిమర్రి: బుద్దాయపల్లె గ్రామంలో..


వీరపునాయునిపల్లె: అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న నాయకులు


వల్లూరు (చెన్నూరు): కేక్ కట్ చేస్తున్న అంబేడ్కర్ సంఘం సభ్యులు


వేంపల్లి: ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ..


పులివెందులు రూరల్: జేఎన్‌టీయూ కళాశాలలో..

వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

వేంపల్లె : వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ముస్లింలకు నష్టం కలిగించే వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. సోమవారం వేంపల్లె మండల ముస్లిం మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు స్థానిక మర్కస్ మసీదు వద్ద నుంచి నాలుగు రోడ్ల కూడలి మీదుగా గాంధీ రోడ్డు, మెయిన్ బజార్, గాండ్ల వీధి, కడప రోడ్డు మీదుగా అంబేడ్కర్ సర్కిల్ వరకు జాతీయ జెండాలు, నల్ల జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే అంబేడ్కర్ విగ్రహానికి ముస్లింలు పూలమాలలు వేసి నల్ల చట్టాలను అమలు చేయకుండా ప్రధాని మోదీకీ బుద్ధి ప్రసాదించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసి సభలో మత పెద్దలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని, రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 15, 16, 24, 25 ద్వారా మత సంస్థల స్వేచ్ఛను భంగం కలిగించే విధంగా ఆస్తులను కాపాడుకొనే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పార్లమెంటులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఎంపీలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మత పెద్దలు, మౌలానాలు, అంబేడ్కర్ సేవా సమితి నాయకులు, ముస్లిం ప్రజలు, ఫాదర్స్ తదితరులు పాల్గొన్నారు.


వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు తదితరులు

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం


కమలాపురం: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీఐ, ఎస్ఎఫ్ఓ తదితరులు


వేంపల్లె: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్ఐ తిరుపాల్ నాయక్ తదితరులు

కమలాపురం: వేసవి ఎండలు అధికం కావడంతో అగ్ని ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కమలాపురం సీఐ ఎస్కే రోషన్ తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ఫైర్ స్టేషన్‌లో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఇన్‌చార్జి ఎస్ఎఫ్ఓ జనార్దన్ రెడ్డితో కలసి అగ్ని ప్రమాదాల నివారణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగితే 101కు కాల్ చేస్తే అగ్నిమాపక సిబ్బంది అక్కడి చేరుకుని ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారిస్తారని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే పరిధితో సంబంధం లేకుండా దగ్గరలో ఉన్న ఫైర్ స్టేషన్ సిబ్బంది, అధికారులు స్పందించాలన్నారు. ప్రమాదం జరిగిన సమీపంలో వాటర్ సోర్స్ అవగాహన కలిగి ఉండాలని, ప్రమాద భౌతిక పరిస్థితులు తెలుసుకుని దానికి సిద్ధం కావాలని తెలిపారు. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు, అపార్ట్‌మెంట్లు, ఆసుపత్రుల్లో అగ్ని మాపక తనిఖీలు చేయాలని సూచించారు. వల్లూరు మండలం పుష్పగిరి వద్ద పెన్నా నదిలో గల్లంతైన వారి ఆచూకి కోసం ఫైర్ సిబ్బంది చేసిన సేవలను ఆయన కొనియాడారు. అనంతరం అగ్ని మాపక పరికరాల ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక, పోలీస్ సిబ్బంది,పట్టణప్రజలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

వేంపల్లె: అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని వేంపల్లె అర్బన్ ఎస్ఐ తిరుపాల్ నాయక్, స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ సి.వి.రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నుంచి ఈనెల 20వ తేది వరకు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం 'అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి' అనే నినాదంతో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.